ChimataMusic.com

# మ్రోగింది కళ్యాణ వీణ..

**చిత్రం: కురుక్షేత్రం (1977)**

**పాడినవారు: S.P బాలు, P సుశీల**

**గీతరచయిత: C నారాయణరెడ్డి**

**సంగీతం: S రాజేశ్వరరావు**

---

**పల్లవి:**

ఆ అ ఆ అ ఆ.. ఆ అ ఆ ఆ అ ఆ.. ఆ హా హా..

మ్రోగింది కళ్యాణ వీణా.. మ్రోగింది కళ్యాణ వీణ..

నవ మోహన జీవన మధువనిలోనా..

మ్రోగింది కళ్యాణ వీణా..

ఆ అ ఆ..

మ్రోగింది కళ్యాణ వీణా..

నవ మోహన జీవన మధువనిలోనా..

మ్రోగింది కళ్యాణ వీణా.. మ్రోగింది కళ్యాణ వీణ!!

**చరణం 1:**

పిల్లగాలితో నేనందించిన పిలుపులే విన్నావో..

నీలిమబ్బుపై నే లిఖియించిన లేఖలందుకున్నావో??

ఆ లేఖలే వివరించగా.. రసరేఖలే ఉదయించగా..

ఆ లేఖలే వివరించగా.. రసరేఖలే ఉదయించగా!!

కల వరించి.. కలవరించి..

కల వరించి.. కలవరించి..

పులకిత తనులత నిను చేరుకోగా!!

మ్రోగింది కళ్యాణ వీణా.. మ్రోగింది కళ్యాణ వీణ!!

## చరణం 2:

మత్త కోకిలలు ముత్తైదువలై మంగళ గీతాలు పాడగా..

మయూరాంగనలు ఆటవెలదులై లయల హరులపై ఆడగా..

నా యోగమే ఫలియించగా.. ఆ దైవమే కరుణించగా..

నా యోగమే ఫలియించగా.. ఆ దైవమే కరుణించగా..!!

సుమశరుడే పురోహితుడై.. సుమశరుడే పురోహితుడై..

శుభముహూర్తమే నిర్ణయించగా!!

మ్రోగింది కళ్యాణ వీణా.. మ్రోగింది కళ్యాణ వీణ..

నవ మోహన జీవన మధువనిలోనా..

మ్రోగింది కళ్యాణ వీణా.. మ్రోగింది కళ్యాణ వీణ!!